RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -178 పేజీలు - 04 వెల - 04/- సోమవారం 21 ఏప్రిల్ 2025

## తెలుగుజాతి అభ్యున్నతికి

# పునరంకితమవుతా

### జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన అందరికీ సీఎం చంద్రబాబు ధన్యవాదాలు




- 2047నాటికి ప్రపంచంలోనే శక్తిమంతంగా ఉండాలి
- రాష్ట్రాన్ని ప్రపంచ ఆవిష్కరణల కేంద్రంగా నిలపాలి
- నాటి 'జన్మభూమి'తో సమాజంలో ఎంతో మార్పు
- నేటి పీ-4తో స్వర్ణ కుటుంబాలుగా మార్చే యత్నం
- స్వర్ణాంధ్ర-2047 విజన్ అందరి ఆకాంక్షల సమాహారం
- ప్రజల భవిష్యత్ కలల సాకారానికి నిరంతరం కష్టపడతానని మాటిస్తున్నా

అమరావతి,**ఏప్రిల్ 20, ఆంధ్ర ప్రగతి:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం.. తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం పునరంకితమవుతానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ఆయన 'ఎక్స్'లో ధన్యవాదాలు తెలియజేశారు. '75 ఏళ్ల నా జీవన ప్రయాణంలో, 47 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో నాకు ఎప్పుడూ తోడునీడగా ఉండి, ముందుకు నడిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ప్రజాసేవ చేసేందుకు నాలుగోసారి సీఎంగా అవకాశం కల్పించిన తెలుగు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. తెలుగు సమాజం పురోగతి కోసం అలుపు లేకుండా పనిచేసేలా మీరంతా నాలో ఉత్సాహం నింపారు. మీ భవిష్యత్ కలలు, ఆకాంక్షలను సాకారం చేయడానికి నిరంతరం కష్టపడి పనిచేస్తానని మాటిస్తున్నాను' అని ప్రజలకు హామీ ఇచ్చారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ అందరి ఆకాంక్షల సమాహారమన్నారు. అందరి సహకారంతో ఆ కలను నిజం చేస్తానని తెలిపారు.



## నేడు భారత పర్యటనకు

## అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్

- భారత్ లో నాలుగు రోజుల పాటు పర్యటన
- కుటుంబ సమేతంగా భారత్ కు వస్తున్న జేడీ వాన్స్
- సాయంత్రం ప్రధాని మోదీతో చర్చలు
- చర్చల అనంతరం వాన్స్ దంపతులకు విందు ఇవ్వనున్న మోదీ

అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నేడు (ఏప్రిల్ 21) భారత పర్యటనకు వస్తున్నారు. జేడీ వాన్స్ ఈ పర్యటనకు కుటుంబ సమేతంగా వస్తుండడం విశేషం. జేడీ వాన్స్ అర్ధాంగి ఉష భారత సంతతి మహిళ అని తెలిసిందే. జేడీ వాన్స్ సోమవారం నాడు ఢిల్లీలోని పాలం ఎయిర్ పోర్టులో దిగనున్నారు. అమెరికా ఉపాధ్యక్షుడికి ఘన స్వాగతం పలికేందుకు భారత వర్గాలు సిద్ధమవుతున్నాయి. మిగతాది 2లో...

## కొత్త సిలబస్ తోనే డీఎస్సీ పరీక్షలు

ఏపీ మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల

16,347 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ రిలీజ్

పాఠశాల విద్యాశాఖ నోటిఫికేషన్ విడుదల చేసిందన్న మంత్రి లోకేశ్

ఈ మేరకు 'ఎక్స్' వేదికగా నారా లోకేశ్ పోస్ట్



అమరావతి,**ఏప్రిల్ 20, ఆంధ్ర ప్రగతి:**
ఏపీ ప్రభుత్వం మెగా డీఎస్సీ-2025 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. రాష్ట్రంలో 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి పాఠశాల విద్యాశాఖ తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసిందని మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. ఈ మేరకు నోటిఫికేషన్ షెడ్యూల్‌ను కూడా ఆయన పంచుకున్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని లోకేశ్ పేర్కొన్నారు. దరఖాస్తు పోర్టల్స్ (https:// cse.ap.gov.in, https:// apdsc.apcfss.in)తో పాటు సజావుగా దరఖాస్తు ప్రక్రియ కోసం ఒక వీడియోను షేర్ చేశారు. ఈ సందర్భంగా ఆశావహులందరికీ మంత్రి లోకేశ్ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు. ఇక మెగా డీఎస్సీకి సంబంధించిన పూర్తి సమాచారం, పరీక్షా షెడ్యూల్, సిలబస్, టీచర్ పోస్టుల వివరాలు, సంబంధిత జీఓలు, సహాయ కేంద్రాల వివరాలు పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌లో ఇవాళ ఉదయం 10 గంటల నుంచి అందుబాటులో ఉంచినట్లు డైరెక్టర్ విజయరామరాజు వెల్లడించారు.

## తిరుమలలో విశాఖ శారదాపీఠం మఠానికి టీటీడీ నోటీసులు

తిరుమలలో అక్రమ నిర్మాణాలపై కూటమి ప్రభుత్వం చర్యలు

గోగర్భం వద్ద శారదాపీఠం మఠం నిర్మాణంలో అవకతవకలు

15 రోజుల్లో మఠం ఖాళీ చేసి భవనం

అప్పంగించాలంటూ టీటీడీ నోటీసులు



2లో

## హైదరాబాద్‌లో

# ఎకో టౌన్..

### జపాన్ సంస్థలతో తెలంగాణ సర్కారు ఒప్పందం

- జపాన్‌లోని కిటాక్యుషు మాదిరిగా భాగ్యనగరం
- భవిష్యత్తు తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణం
- పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం: రేవంత్
- కిటాక్యుషు నగరాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి
- హైదరాబాద్‌లో జపనీస్ పాఠశాల ఏర్పాటు యోచన



హైదరాబాద్, **ఏప్రిల్ 20, ఆంధ్ర ప్రగతి:** హైదరాబాద్‌లో ఎకో టౌన్ అభివృద్ధి చేయడం ద్వారా భవిష్యత్తు తరాలకు ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించగలమనే విశ్వాసాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వ్యక్తం చేశారు. సుస్థిరత ఇకపై ఐచ్ఛికం కాదని, అవసరమని అన్నారు.

## త్వరలో ఆర్‌టీసీలో 3,038 ఉద్యోగాల భర్తీ

: మంత్రి పొన్నం



హైదరాబాద్,**ఏప్రిల్ 20, ఆంధ్ర ప్రగతి:**:టీజీఆర్‌టీసీలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. అతి త్వరలోనే 3,038 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. వీటిలో డ్రైవర్-2,000, శ్రామిక్స్-743, డిప్యూటీ సూపరింటెండెంట్ (మెకానిక్)-114, డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్)-84, డిపో మేనేజర్/ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్-25, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్)-23, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్-15, సెక్షన్ ఆఫీసర్ (సివిల్)-11, మెడికల్ ఆఫీసర్ (జనరల్)-07, మెడికల్ ఆఫీసర్ (స్పెషలిస్ట్)-07, అకౌంట్స్ ఆఫీసర్-06 పోస్టులు ఉన్నాయని మంత్రి తెలిపారు.

## పిడుగుపాటుకు ఐదుగురు మృత్యువాత

### ప్రకాశం, కర్నూలు, వైఎస్సార్ జిల్లాల్లో ఘటనలు

ఎమ్మిగనూరు**ఏప్రిల్ 20, ఆంధ్ర ప్రగతి:**
రాష్ట్రంలో పిడుగుపాటుకు ఒకేరోజు ఐదుగురు చనిపోగా.. మరొకరు గాయపడ్డారు. ప్రకాశం, కర్నూలు, వైఎస్సార్ జిల్లాల్లో ఆదివారం జరిగిన ఈ ఘటనలు ఆయా కుటుంబాల్లో తీరని విషా దాన్ని నింపాయి. ప్రకాశం జిల్లా బేస్తవారపేట మండలం పెద్ద ఓబినేనిపల్లిలోని ఎస్సీ కాలనీకి చెందిన సన్నీ (17), ఆకాశ్ (18) ఆదివారం సాయంత్రం స్నేహితులతో కలిసి గ్రామ సమీపం లోని పొలాల్లో క్రికెట్ ఆడుతున్నారు. ఈ క్రమంలో ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దాంతో వారు స్నేహితులతో కలిసి సమీపంలోని వేప చెట్ల కెందకు వెళ్లారు. గొర్రెలు మేపుకొంటూ వచ్చిన తర్లుపాడు మండలం ఉమ్మారెడ్డి పల్లికి చెందిన గొర్రెలకాపరి నాగం తిరుపతయ్య కూడా ఆ చెట్ల కెందకే చేరారు. ఆ సమయంలో అక్కడ పిడుగు కపడటంతో సన్నీ, ఆకాశ్ అపస్మారక స్థితిలోకి వెళ్లారు. తిరుపతయ్య గాయపడ్డారు. సన్నీ, ఆకాశ్లను కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చగా.. అప్పటికే వారు ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధారించారు. కర్నూలు జిల్లాలోనూ పెద్దకడబూరు మండలం హనుమాపురానికి
చెందిన ఈరన్న (28) ఎమ్మిగనూరు మండలం గుడేకల్ పరిధిలోని ఆలయానికి మొక్కు కోసం వెళ్లారు. ఆ సమయంలో ఆలయ సమీపంలో పిడుగుపడటంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. ఇదే జిల్లా చిప్పగిరిలో ఉలిగమ్మ దేవా లయం వెనుక పశువుల పాక ఆవరణలో ఉన్న చెట్టు పై పిడుగు పడటంతో కొమ్మ విరిగిపడి విశ్రాంత రైల్వే ఉద్యోగి శివన్న (65) చనిపో యారు. వైఎస్సార్ జిల్లా జమ్మలమడుగు మండలం ఎస్.ఉప్పలపాడు గ్రామానికి చెందిన యువరైతు దండు భాను ఓబులేశు(22) పెద్దము డియం మండలం చిన్నముడియంలో ఉన్న తన పొలానికి వెళ్లివస్తున్నారు. ఈ క్రమంలో ఆయనపై పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందారు.

## బీజేపీ విధానాలపై

# కాంగ్రెస్ పోరు

### దేశవ్యాప్తంగా అధికార ప్రతినిధుల నియామకం

### తెలంగాణకు రణ్‌దీప్ సింగ్ సూర్జేవాలా

### ఏపీకి ఠాకూర్, సాల్మాన్ సోజ్.. కేరళకు కొప్పుల రాజు



న్యూఢిల్లీ,**ఏప్రిల్ 20, ఆంధ్ర ప్రగతి:**
దేశవ్యాప్తంగా బీజేపీ విధానాలపై కాంగ్రెస్ ఉద్యమ కార్యాచరణను ప్రకటించింది. తొలివిడతలో మీడియా సమావేశాల ద్వారా బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలు ఎండగట్టాలని నిర్ణయించింది. ఇందుకోసం ఆదివారం రాత్రి అన్ని రాష్ట్రాలకు 57 మంది అధికార ప్రతినిధులను ప్రకటించింది. ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది. విజయవాడ-వారాణసీ, కాశ్మీర్-తిరువనంతపురం వరకు స్వాతంత్ర్య పోరాట సజీవ స్మారక చిహ్నాన్ని ధ్వంసం చేయడానికి బీజేపీ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని కాంగ్రెస్ స్పష్టం చేసింది. సోమవారం నుంచి గురువారం(ఈనెల 24) వరకు దేశంలోని 57 నగరాల్లో మీడియా సమావేశాలను నిర్వహించేలా.. తాజాగా ప్రకటించిన అధికార ప్రతినిధులను ఆదేశించింది. మిగతాది 2లో...

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## తెలుగుజాతి అభ్యున్నతికి పునరంకితమవుతా

**(మొదటి పేజీ తరువాయి)**
'ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ ఆవిష్కరణలకు, అవకాశాలకు కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే నా తపన, 'థింక్ గ్లోబల్లీ- యాక్ట్ గ్లోబల్లీ' విధానంతో రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగా తీర్చిదిద్దుకుందాం. సమాజంలో అసమానతలు పోవాలి. పేద, ధనిక వర్గాల మధ్య అంతరాలు తగ్గాలి. పేదరికం లేని సమాజమే నా సంకల్పం. అందుకే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. మూడు దశాబ్దాల నాడు నేను ప్రవేశపెట్టిన జన్మభూమి సమాజంలో ఎంతో మార్పు తెచ్చింది. ఈసారి తీసుకొచ్చిన పీ4 రాష్ట్రంలోని పేద కుటుంబాలను స్వర్ణ కుటుంబాలుగా చేయాలన్నది నా ప్రయత్నం. వ్యక్తి శ్రేయస్సే.. సమాజ శ్రేయస్సుగా నేను భావిస్తాను. జనం మన బలం. జనాభా సమర్థ నిర్వహణ ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించవచ్చు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు సాధిస్తున్న విజయాలు మనకెంతో గర్వకారణం. అత్యధిక తలసరి ఆదాయం ఆర్జిస్తున్నవారిలో ముందు వరుసలో ఉన్నాం. దేశభక్తి చాటేలా వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు చేయిచేయి కలుపుదాం. నాతోపాటు అందరూ ఇందులో భాగస్వాములవ్వాలని ఆహ్వానిస్తున్నాను' అని పేర్కొన్నారు.

## నేడుభారత పర్యటనకు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్

**(మొదటి పేజీ తరువాయి)**
జేడీ వాన్స్ కు కేంద్ర కేబినెట్ సీనియర్ మంత్రి స్వాగతం పలుకుతారని తెలుస్తోంది. అమెరికా ఉపాధ్యక్షుడి పర్యటన భారత్ లో నాలుగు రోజుల పాటు కొనసాగనుంది. ఈ నెల 21 నుంచి 24 వరకు ఆయన భారత్ లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. జేడీ వాన్స్ కుటుంబం భారత్ లో పలు చారిత్రక ప్రదేశాలను సందర్శించనుంది. రేపు జేడీ వాన్స్ ఢిల్లీలోని స్వామినారాయణ్ అక్షర్ ధామ్ ఆలయాన్ని సందర్శించనున్నారు. దేశ రాజధానిలోని పలు చేనేత ఉత్పత్తుల దుకాణాలను సందర్శించనున్నారు. సోమవారం సాయంత్రం 6.30 గంటలకు వాన్స్ ప్రధాని మోదీ నివాసానికి చేరుకోనున్నారు. అమెరికా-భారత్ ద్వైపాక్షిక సంబంధాలపై ప్రధాని మోదీతో చర్చలు జరపనున్నారు. చర్చలు ముగిసిన అనంతరం జేడీ వాన్స్-ఉష దంపతులకు మోదీ విందు ఇవ్వనున్నారు. వాన్స్ దంపతులు ఎల్లుండి (ఏప్రిల్ 22) జైపూర్ లోని పలు చారిత్రక ప్రదేశాలను సందర్శించనున్నారు. ఈ నెల 23న ప్రఖ్యాత తాజ్ మహల్ ను సందర్శించనున్నారు.

## బీజేపీ విధానాలపై కాంగ్రెస్ పోరు

**(మొదటి పేజీ తరువాయి)** తెలంగాణకు కాంగ్రెస్ సీనియర్ నేత రణ్‌దీప్ సింగ్ సూర్జేవాలా, ఆంధ్రప్రదేశ్‌కు సీనియర్ నేతలు మాణిక్కంఠాకూర్, సాల్మాన్ సోజ్, కేరళకు కొప్పుల రాజును నియమించింది. ఏపీ, గుజరాత్, ఉత్తరప్రదేశ్, ఝార?ండ్, మధ్యప్రదేశ్, కేరళ, తమిళనాడు సహా పలు రాష్ట్రాలకు రెండు కంటే ఎక్కువ మంది నేతలను ఎంపిక చేసింది. వీరంతా నాలుగు రోజుల పాటు ఆయా రాష్ట్రాల్లో మీడియా సమావేశాల ద్వారా బీజేపీ తీరును ఎండగట్టనున్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై దర్యాప్తు సంస్థల కేసులపైనా నిజాలను ప్రజలకు వివరించాలని అధికార ప్రతినిధులకు సూచించింది.

## ఏపీ మెగా డీఎస్సీ షెడ్యూల్ ఇలా..

నేటి నుంచి మే 15 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ, ఫీజుల చెల్లింపు
మే 30 నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
జూన్ 6 నుంచి జులై 6 వరకు పరీక్షల నిర్వహణ
పరీక్షలన్నీ పూర్తయిన తర్వాత రెండో రోజున ప్రాథమిక 'కీ' విడుదల
ఆ తర్వాత వారం రోజులపాటు అభ్యంతరాల స్వీకరణ
ఆ తర్వాత ఏడు రోజులకు ఫైనల్ 'కీ' విడుదల
అనంతరం వారం రోజులకు మెరిట్ జాబితా రిలీజ్

## తిరుమలలో విశాఖ శారదాపీఠం మఠానికి టీటీడీ నోటీసులు

అమరావతి,**ఏప్రిల్ 20, ఆంధ్ర ప్రగతి:**
సుప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమలలో అక్రమ నిర్మాణాలపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. తాజాగా, తిరుమలలోని విశాఖ శారదా పీఠం మఠానికి టీటీడీ నోటీసులు ఇచ్చింది. 15 రోజుల్లో మఠం ఖాళీ చేసి, భవనాన్ని టీటీడీకి అప్పగించాలని అధికారులు స్పష్టం చేశారు. బీఆర్ నాయుడు టీటీడీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించాక తిరుమల కొండపై అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించారు. గోగర్భం డ్యామ్ వద్ద శారదాపీఠం మఠం నిర్మాణంలో అవకతవకలు చోటుచేసుకున్నట్టు గుర్తించారు. గత ప్రభుత్వ హయాంలో టీటీడీ నిబంధనలకు విరుద్ధంగా శారదాపీఠం మఠం నిర్మించినట్టు నివేదికలో పేర్కొన్నారు. నివేదిక ఆధారంగా, భవనం లీజు రద్దు చేయాలని టీటీడీ నిర్ణయించింది. గతంలో టీటీడీ షోకాజ్ నోటీసులపై శారదాపీఠం న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. అయితే, కోర్టు టీటీడీ బోర్డు నిర్ణయాన్ని సమర్థిస్తూ మార్గదర్శకాలు జారీ చేసింది.

## కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ఘనంగా సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 20:**
నంద్యాల 12 వ వార్డు కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్ కార్యాలయం బాలాజీ కాంప్లెక్స్ నందు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై కేక్ కట్ చేసి సంబరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , 12 వ వార్డు కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్ మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రాభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అలుపెరుగని కృషి చేస్తున్నారని కొనియాడారు. సంక్షోభాన్ని సైతం సంక్షేమంగా మార్చగల మేధావి చంద్రబాబు అని, సంపద సృష్టించడం కూడా చంద్రబాబుకే సాధ్యపడుతుందని నాయకులు తెలిపారు. ఏడు పదుల వయసులో కూడా కాలంతో పోటీపడి పని చేస్తూ నేటి తరం నాయకులకు చంద్రబాబు స్ఫూర్తి నింపుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో నంద్యాలలో మంత్రి ఫరూక్ నియోజకవర్గం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బింగుమల్లె శ్యాంసుందర్ గుప్తా, యోగ ఆనంద్ గురూజీ మరియు బనగానపల్లె ఆర్య వైశ్య ప్రముఖులు, పట్టణ అధ్యక్షులు ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఎన్ ఎం డి. ఫరూక్ ఆధ్వర్యంలో ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు.

-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్,
-మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, -టిడిపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథులుగా హాజరు.









**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 20:**
గొప్ప ప్రజాపాలనాదక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. నారా చంద్రబాబునాయుడు 75వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కేక్ కటింగ్ కార్యక్రమం మరియు బ్లడ్ డొనేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, మాజీ మంత్రి ఏరాస్ ప్రతాపరెడ్డి, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. భారత రాజకీయ చరిత్రకు వన్నె తెచ్చిన పాలనతో సమసమాజ మానవత్వపు భావనలతో వెనుకడుగు వేయని పోరాటపటిమతో, సాధించేవరకు విరామం ప్రకటించని కార్యదక్షతతో... కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చే అధినేత, తెలుగు వెలుగు నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. 75 వ వసంతంలోకి అడుగు పెడుతున్న ఆయన రాజకీయ ప్రస్థానం ఒక సుదీర్ఘ గాథ అని కొనియాడారు. నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో కొనసాగుతూ.. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ, తనదైన ముద్ర వేశారని అన్నారు. ఆయన రాజకీయ చతురత, పరిపాలనా దక్షత, ప్రజలను మెప్పించే వాక్చాతుర్యం ఆయనను ఒక ప్రత్యేక నాయకుడిగా నిలిపాయని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. సైబరాబాద్ నిర్మాణం, హైటెక్ సిటీ స్థాపన ఆయన విజన్‌కు నిదర్శనాలని అన్నారు. ఆయన పరిపాలనా విధానాలు, సంస్కరణలు ఎన్నో రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని చెప్పారు. చంద్రబాబు నాయుడు రాజకీయ జీవితంలో ఎన్నో విజయాలు సాధించారన్నారు. ఆయన ప్రజల నాడిని పసిగట్టగల సమర్థుడని, ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా ఆయన విధానాలు రూపొందించగలరని కొనియాడారు. చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలను ప్రజలు ఆమోదించేలా చేయగలరని, ఆయన రాజకీయ వ్యూహాలు, ప్రత్యర్థులను ఎదుర్కొనే తీరు ఎంతోమందికి ఆదర్శం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వాటి ఇంచార్జి లు ,గ్రామ ఇంచార్జి లు, అభిమానులు పాల్గొన్నారు.







## వైభవంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు.

-శిరివెళ్లలో నెలకొన్న పండుగ వాతావరణం.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల ఏప్రిల్ 20:**
మండల కేంద్రంలోని పెద్దమ్మ మోరి సమీపంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ భార్గవరాం యువనేత భూమా విఖ్యాత రెడ్డి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరాగా టిడిపి సీనియర్ నేత సూర రామ టిడిపి స్టేట్ వారియర్ నేత ఉల్లి వెంకటసుబ్బయ్య కెసి కెనాల్ టీసి మెంబర్ కొత్తపేట జిక్రియ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి హాజరైన నాయకులకు ప్రముఖులకు స్వీట్లు పంచిపెట్టారు. ప్రజలు భారీ ఎత్తున తరలిరావడంతో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల సందర్భంగా శిరివెళ్లలో పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని చంద్రన్న గారి జీవితం ప్రజలకు అంకితం సుదీర్ఘ రాజకీయ నేతగా చరిత్ర సృష్టించారని అన్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని పేదల పెన్నిధి అభివృద్ధి ప్రదాత అలుపెరుగని రాజకీయ యోధుడు ప్రజలాకు మరింత సేవ చేసేందుకు దేవుడు శక్తి సామర్థ్యాలు బాబు గారికి ఇవ్వాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఫారుక్ కొత్తపేట ఆరిఫ్ భాష ఆర్ రమేష్ యు ప్రసాద్, ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జి సి పాలెం లో ఘనంగా సిఎం పుట్టినరోజు వేడుక.



**ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు ఏప్రిల్ 20:**
మండల పరిధిలోని జి సి పాలెం గ్రామంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు 75 వ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ ఉప సర్పంచ్ కూసు చిన్న లింగారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్న లింగారెడ్డి మాట్లాడుతూ దారీ తపిన రాష్ట్ర పాలనను తిరిగి తన పరిపాలనాదక్షతతో అభివృద్ధి పథంలో నడిపేందుకు కంకణం కట్టుకున్న గొప్ప రాజకీయ నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు. 75 సంవత్సరాల తన జీవితంలో ఎక్కువ భాగం రాజకీయాలలో ఉండే అధికారంతోపాటు ప్రతిపక్షంలో ఉండి ప్రజలకు ఎల్లప్పుడూ సేవ చేస్తూన్నారన్నారు. రాష్ట్రంలో ఐటి, హైటెక్ సిటీ పారిశ్రామిక అభివృద్ధితోపాటు విద్యలో సంస్కరణలు తీసుకుని వచ్చి తెలుగు రాష్ట్రాలను ప్రపంచపటంలో నిలిపిన ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఎటువంటి ముఖ్యమంత్రి తెలుగు రాష్ట్రాలకు ఉండడం గర్వకారణమని మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని దేవున్ని ప్రార్థించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.వీరి తోపాటు టిడిపి నాయకులు చంద్రపాల్,డిష్ సుబ్బయ్య,మోహన్ ,మాబుసాహెబ్ గోపాల్,నాగిరెడ్డి,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాసులు ఉంటేనే పట్టాదారుగా నమోదు.

**ఆంధ్ర ప్రగతి మహానంది ఏప్రిల్ 20:**
మహానంది మండలంలో కాసుల తిరకాసు ఉంటేనే రైతులు తమ పొలానికి పట్టాదారుగా నమోదు చేయించుకునే అవకాశం ఉన్నట్లు విశ్వాసనీయ సమాచారం. మండలంలోని ఒక మేజర్ పంచాయతీకి సంబంధించిన రైతులు కాసుల తిరకాసు వ్యవహారం ఒప్పుకుంటేనే తమ పొలాన్ని ఆన్లైన్లో మార్పులు చేర్పులకు సంబంధించి వ్యవహారాన్ని స్థానిక రెవిన్యూ అధికారి చక్కబెడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆ గ్రామస్థాయి అధికారి కి సుంకమ్ములు చెల్లించనిదే రైతులకు సంబంధించిన వ్యవహారాలను చక్కబెట్టడం లేదని తెలుస్తుంది. ఇక్కడ కాదని రైతులు పై స్థాయిలోనికి వెళ్లిన ఏదో ఒక కారణం చేత స్థానిక రెవెన్యూ అధికారి ఒకరు కొర్రీలు వేస్తున్నట్లు విమర్శలు వినవస్తున్నాయి . కాదు కూడదు అంటే మీరు ఆన్లైన్లో నమోదు చేసుకున్న సమయం మించిపోయిందని మరోసారి మీసేవ కేంద్రాల ద్వారా ఆన్లైన్లో నమోదు చేయించుకోవాలని అప్పుడు చూద్దాం అంటూ కాలయాపన చేస్తూ రైతులను ఇబ్బంది పెడుతున్నట్లు తెలుస్తుంది. పై స్థాయి అధికారులకు కల్లబొల్లి మాటలు చెప్పి సంబంధిత ఫైల్లు అధికారుల ముందు పెట్టకుండా దాటవేస్తున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు సమాచారం. రీసర్వేనంతరం జరిగిన పొరపాట్లు లను ఆసరాగా చేసుకుని వేల రూపాయలు డిమాండ్ చేస్తున్నట్లు రైతుల నుండి ఆరోపణలు వినవస్తున్నాయి. పై స్థాయి అధికారులకు తెలియజేస్తే పరిణామాలు మరో విధంగా ఉంటాయని హెచ్చరికలు జారీ చేస్తున్నట్లు తెలుస్తుంది.




నేను తలుచుకుంటే కనీసం మీకు బ్యాంకుల్లో రుణాలు రావని, తీసుకున్న రుణాలు రెన్యువల్ చేయించుకోలేరని తీవ్ర హెచ్చరికలు జారీ చేసినట్లు సమాచారం. ఇంతకు గ్రామస్థాయి అధికారికి ఉన్న పవర్ ఏమిటి ఉన్నత స్థాయి అధికారులు అంటే భయం ఉందా లేదా అనేది చర్చనీయాశంగా మారింది. మీరు పై స్థాయి అధికారులకు/ ఏసీబీ ఫిర్యాదు చేస్తారా చేస్తే చేసుకోండి వారు మాకేం కొత్తేం కాదు నేను వారికి పాత వాడిని అని బహిరంగంగానే వెల్లడిస్తున్నారని రైతుల నుండి ప్రధానంగా ఆరోపణలు వినవస్తున్నాయి. దీనికంతటికి కారణం సదరు గ్రామానికి చెందిన అధికార పార్టీకి చెందిన ఒక నాయకుడు వెనక ఉండి చక్రం తిప్పుతున్నట్లు తెలుస్తుంది. ఇవన్నీ పక్కన పెడితే రికార్డుల ప్రకారం ఎవరైనా నడుచుకోవాల్సింది. కానీ వీటన్నింటినీ కాదని అతిక్రమించిన ఎడల నిఘా వర్గాలు ఏదైనా దాడులు జరిగితే ఆ /వి నాయకుడు కాపాడుతారా అనేది చర్చనీయాంశంగా మారింది. ఆ గ్రామస్థాయి రెవెన్యూ అధికారిపై ఇప్పటికే కొన్ని కేసులు నమోదయి ఉన్నట్లు తెలుస్తుంది. ఇవన్నీ తెలిసి కూడా ఓ గ్రామ నాయకుడు పట్టుబట్టి ఆ అధికారి సేవలు మా గ్రామానికి, మాకు కావాలని ఉన్నత స్థాయిలో స్థాయిలో ఒత్తిడి తీసుకొని వచ్చి నియమించుకున్నట్లు తెలుస్తుంది. దీంతో రైతులతో పాటు గ్రామస్తులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సమాచారం. ఏ ఫైలు ముందుకు కదలాలన్నా సుంకంబులు చెల్లించనిదే ముందుకు కదలడం లేదని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. వీటన్నింటిపై విచారణ జరిపిస్తే పలు ఆసక్తికర విషయాలు వెలుగులోనికి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

## నేర ప్రవృత్తిని విడనాడి సమాజంలో మంచి పౌరులుగా జీవించాలి.

-రౌడీ షీటర్లు మరియు నేర చరిత్ర గల వారి కదిలికలపై నిరంతరం నిఘా.

-చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఏప్రిల్ 20:** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధులలో రౌడీషీటర్లు నేరచరిత్ర కలవారికి పోలీస్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.రౌడీ షీట్లు కలిగిన వ్యక్తుల ప్రవర్తన వారు నిర్వహించే పనులు వారి జీవన విధానంపై నిఘా ఉంటుందని కౌన్సిలింగ్ వచ్చిన వారికి పోలీసు అధికారులు తెలియజేశారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తిని మానుకొని సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని,ఎవరైనా పోలీస్ వారి సూచనలను బేఖాతరు చేసిన అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## నంద్యాల మండల ప్రధాన కార్యదర్శి గుర్రప్ప ఆద్వర్యంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఏప్రిల్ 20:** నంద్యాల మండలం చాబోలు గ్రామంలో నంద్యాల మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మండ్ల గుర్రప్ప ఆద్వర్యంలో రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్ర బాబు 75 వ పుట్టిన రోజు వేడుకలను కేక్ కట్ చేసి,స్వీట్లు పంచి,అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల టీడిపి ప్రధాన కార్యదర్శి మండ్ల గుర్రప్ప మాట్లాడుతూ..రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి ఫరూఖ్ ఆదేశాల మేరకు చాబోలు గ్రామంలో గ్రామ టీడిపి నాయకులు,కార్యకర్తలు మరియు ఎన్టీఆర్ అభిమానుల ఆద్వర్యంలో రాష్ట్ర నవ నిర్మాత సృష్టి కర్త,అమరావతి రూప శిల్పి నిరంతరం ప్రజా శ్రేయస్సు కొరకు పాటు పడే అలుపెరుగని పోరాట పటిమ గల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగిందన్నారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరూ బాగుండాలని,నవ్యాంధ్ర ముద్దుబిడ్డ నారా చంద్రబాబు నాయుడుకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించి,రాష్ట్ర ప్రజలకు ఇంకా సేవ చేయడానికి తోడ్పాటునందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.బలహుస్సేని,మూల్ల షబ్బీర్,లింగమయ్య,మనోహర్,పెద్దయ్య,విజయ్,చక్రి మరియు గ్రామ పెద్దలు,టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు.



**ఆంధ్ర ప్రగతి మహానంది ఏప్రిల్ 20:** మహానంది మండలం గోపవరం గ్రామం టిడిపి నాయకుల ఆధ్వర్యాన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండలంలోని గోపవరం గ్రామ సమీపాన ఎస్టీ ఆన్స్ మనోవికాస్ కేంద్రం (దివ్యాంగ వయోజన వసతి గృహం) నందు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా కేంద్రంలోని పిల్లలందరితో కలిసి కేక్ కటింగ్ చేసి ముఖ్యమంత్రికు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అతిస్థిమితం లేని పిల్లలతో ఇలా ఏపీ ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందకరంగా ఉందన్నారు. అనంతరం పిల్లలకు స్వీట్లు పంచ్ పెట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగు గంగ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ చింతం క్రాంతి కుమార్ యాదవ్, టీడీపీ నాయకులు నంది రెడ్డి, గని చిన్న రంగస్వామి, కాశేటి శ్రీను, పాశం రాముడు, కోళ్ల మంది కురుపానందం, ఎంపీటీసీ రాఘవేంద్ర, విద్యాకమిటీ చైర్మన్ నిరంజన్, టీడీపీ అభిమానులు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ఘనంగా సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 20:** నంద్యాల 12 వ వార్డు కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్ కార్యాలయం బాలాజీ కాంప్లెక్స్ నందు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై కేక్ కట్ చేసి సంబరాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , 12 వ వార్డు కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్ మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రాభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అలుపెరుగని కృషి చేస్తున్నారని కొనియాడారు. సంక్షోభాన్ని సైతం సంక్షేమంగా మార్చగల మేధావి చంద్రబాబు అని, సంపద సృష్టించడం కూడా చంద్రబాబుకే సాధ్యపడుతుందని నాయకులు తెలిపారు. ఏడు పదుల వయసులో కూడా కాలంతో పోటీపడి పని చేస్తూ నేటి తరం నాయకులకు చంద్రబాబు స్ఫూర్తి నింపుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో నంద్యాలలో మంత్రి ఫరూక్ నియోజకవర్గం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బింగుమల్లె శ్యాంసుందర్ గుప్తా, యోగ ఆనంద్ గురూజీ మరియు బనగానపల్లె ఆర్య వైశ్య ప్రముఖులు, పట్టణ అధ్యక్షులు ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## మసీదుపురంలో ముగిసిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు.



**ఆంధ్ర ప్రగతి మహానంది ఏప్రిల్ 20:** మహానంది మండలం మసీదుపురం గ్రామంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ముగిశాయి.ఆదివారం తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జ్ నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి చేతుల మీదుగా మొదటి పోటీలో గెలుపొందిన నంద్యాల టీంకు రూ.50వేలు, గడివేముల రెండవ టీం రూ.30 వేలు, మూడవ పాణ్యం టీం రూ. 20 వేలు, నాల్గవ ఆళ్లగడ్డ టీం రూ.10 వేలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.షణ్ముఖ రెడ్డి వారు 20 రోజులపాటు నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ లీగ్ పోటీల్లో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, సహకరించిన మహానంది ఎస్సై ఎన్. రామ్మోహన్ రెడ్డి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓ ప్రతాపరెడ్డి,ఓ దినేష్ రెడ్డి, కొర్రపోలు భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహానంది క్షేత్రంలో వెస్ట్ బెంగాల్ ఐఏఎస్ అధికారి పూజలు.



**ఆంధ్ర ప్రగతి మహానంది ఏప్రిల్ 20:** మహానంది పుణ్యక్షేత్రంలో వెస్ట్ బెంగాల్ ఐఏఎస్ అధికారి కిషోర్ కుటుంబ సభ్యులతో ఆదివారం పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి ఆలయ మర్యాలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకొని, అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు.

## చంద్రబాబుపై అభిమానం చాటుకున్న ఐటీడీపీ దూదేకుల నరేష్ బాబు.





**ప్రగతి నంద్యాల ఏప్రిల్ 20:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన సందర్భంగా నంద్యాల పార్లమెంట్ ఐటీడీపీ అధ్యక్షులు దూదేకుల నరేష్ బాబు. తన అభిమాన నాయకుడు చంద్రబాబు నాయుడు చిత్రపటాన్ని తన రక్తంతో వేపించి అభిమానాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా దూదేకుల నరేష్ బాబు మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ని కలిసి ఆ చిత్రపటాన్ని వారికి బహుకరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ అభిమాన నాయకుడు చిత్రపటాన్ని తన రక్తంతో వేపించిన దూదేకుల నరేష్ బాబు ను అభినందించారు అలాగే ఈ చిత్రపటాన్ని చంద్రబాబు నాయుడు కి అందజేస్తామని తెలిపారు.

## చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసిన కాబోయే నూతన వధూవరులు.





**ఆంధ్ర ప్రగతి గోస్పాడు ఏప్రిల్ 20:** గోస్పాడు మండలం నెహ్రూ నగర్ గ్రామంలో టిడిపి నాయకులు వేమారెడ్డి కుమార్తె లక్ష్మీ ప్రసన్న నిశ్చితార్థ వేడుకకు హాజరై కాబోయే నూతన వధూవరులైన లక్ష్మీ ప్రసన్న , రవిచంద్ర రెడ్డి లను ఆశీర్వదించిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అనంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు%అ%75 వ పుట్టినరోజు సందర్భంగా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ సమక్షంలో కాబోయే నూతన వధూవరులు లక్ష్మీ ప్రసన్న , రవిచంద్ర రెడ్డి లు కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది .. ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల టిడిపి కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , ప్రసాద్ రెడ్డి, సుధాకర్ నాయుడు , శ్రీనివాస్ రెడ్డి, శివరామిరెడ్డి , బాలిశ్వర్ రెడ్డి , విశ్వనాథ రెడ్డి , ఖాదర్ బాషా, వెంకట లింగారెడ్డి, నందం బాబురావు, బుగ్గ రాముడు, గోస్పాడు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 20:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 పుట్టినరోజు సందర్భంగా నంద్యాల ప్రభుత్వ ఆస్పటల్ నందు నంద్యాల సేవా ప్రగతి , లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ సమక్షంలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రి నందు ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఇక్కడికి చాలామంది రోగులు వచ్చి వెళ్తూ ఉంటారని వారి దాహాన్ని తీర్చే విధంగా ఏర్పాటు చేయడం అభినందించే విషయమని నిర్వాహకులను అభినందించారు అలాగే సేవాభావం కలిగి ఉన్న వ్యక్తులు ముందుకు వచ్చి ప్రజలకు ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలు చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ లో న్యూక్లియస్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం





. **ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 20:** శనివారం ఎన్ టి ఏ ప్రకటించిన జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాలలో నంద్యాలలోని న్యూక్లియస్ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ.. తమ న్యూక్లియస్ కళాశాలలో చదువుతున్న అనీషా తబస్సుమ్ అత్యధికంగా 99.37 పర్సంటైల్ సాధించింది అని, అదేవిధంగా మరో 7 మంది విద్యార్థులు 90కి పైగా పర్సంటైల్ సాధించారని తెలిపారు. లిఖిత్ 97.62, పర్సంటైల్, స్నేహలతా రెడ్డి 95.03 పర్సంటైల్, సాయి కిరణ్ రెడ్డి 94 పర్సంటైల్, కార్తిక 93.52పర్సంటైల్, జి మనోజ్ కుమార్ 92.69 పర్సంటైల్, తస్నీమ్ 91.87 పర్సంటైల్, పద్మ మీనాక్షి 91.61 పర్సంటైల్ సాధించారని తెలిపారు. వీరిలో కార్తిక 24, %వా%. లికిత్ 1010, కె.సంతోష్ 8740, ఆల్ ఇండియా క్యాటగిరీ ర్యాంకులు సాధించినట్లు ప్రకటించారు. కళాశాల డైరెక్టర్ వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ.. న్యూ క్లియస్ కళాశాల నుంచి మొత్తం మీద 23 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ రాయడానికి అర్హత సాధించారని, ఈ విద్యార్థులందరూ అడ్వాన్స్ పరీక్ష రాయడానికి కళాశాలలో సిద్ధమవుతున్నట్టు తెలిపారు. నంద్యాల ప్రాంత ప్రజలకు సమీపంలో జేఈఈ, నీట్ మరియు సీ. ఏ. సంబంధిత నాణ్యమైన విద్యను అందుబాటులో ఉంచడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆదరించి, సహకరిస్తున్న విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, వివిధ పాఠశాలల యాజమాన్యాలకు, ఉపాధ్యాయులకు, తమ కళాశాల అధ్యాపకులకు న్యూక్లియస్ కళాశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే భూమా ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 20:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా నంద్యాల పట్టణంలోని భూమా బ్రహ్మానంద రెడ్డి నివాసం వద్ద నంద్యాల నియోజకవర్గ టిడిపి మాజీ శాసన సభ్యులు భూమా బ్రహ్మానంద రెడ్డి నంద్యాల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తల తో కలిసి కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, విజనరీ సీఎం నారా చంద్రబాబు నాయుడు కు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా సంబరాలు చేసుకున్నారు.